నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 04 నవంబరు 2024 పేజీలు 8

# మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ

**మహానంది, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రం భక్తుల రద్దీతో కళకళలాడింది. ఆదివారం సెలవు దినం కావడం కార్తీక మాసం కలసి రావడంతో వేలాదిమంది భక్తులు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు నిర్విరామంగా భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయంలోని పుష్కరణీలలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. గంటల తరబడి వేచివుండి స్వామి వార్లను అమ్మవార్లను దర్శించుకున్నారు.

మిగతా 2లో


సామూహిక అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉంటాం..

● గాయత్రి గోశాలలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టి.జి వెంకటేష్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** నగర శివారులోని శ్రీ గాయత్రి గోశాలలో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీ య సమ్మేళనం కార్తీక వన భోజన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తమ కుటుంబం నిరంతరం అండగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ గోమాత సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గోమాతకు సేవ చేయడం వల్లే తన కు జీవితంలో అంతా మంచి జరుగుతుందని చెప్పారు. తన తండ్రి, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తనకు జీవితంలో ఎలా ముందుకు సాగాలన్న దానిపై ఒక బాట చూపించారని, దానిని తాను అనుసరిస్తున్నానని వెల్లడించారు.ఆయన చూపిన దారి వల్లే తాను రాజకీయంగా పారిశ్రామిక వేత్తగా విజయవంతంగా కొనసాగుతున్నానని వెల్లడించారు.కర్నూల్ నగరంతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో తన తండ్రి టీజీ వెంకటేష్ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని..

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ టీజీ.వెంకటేష్,మంత్రి టీజీ.భరత్


నాడు వేసిన బోరు రంధ్రం


తవ్వకాలలో బయట పడిన ఖనిజం

- 2017లోనే అనుమతులు..
- ప్రస్తుతం 68 బోర్లకు ఆదేశాలు..
- యుద్ధ ప్రాతిపదికన అధికారుల సన్నాహాలు
- గ్రామంలోకి వస్తే అంతు చూస్తామంటున్న గ్రామస్తులు
- ఇందులోనూ రాజకీయం చేస్తున్న నాయకులు..
- నేడు కప్పట్రాళ్లలో కలెక్టర్ సమావేశమంటూ ప్రచారం
- ఎవరు ఏమి చెప్పినా యురేనియం తవ్వకాలను జరగనివ్వం..

# కప్పట్రాళ్ల @యురేనియం


యురేనియం తవ్వకాలు చేపట్టే ఫారెస్ట్ ప్రాంతం

## నేరాలు అధికం..
# రికవరీ శూన్యం

- క్రైమ్ పార్టీలో పని చేయమంటున్న పోలీసులు
- ఆందోళన చెందుతున్న జిల్లావాసులు
- పెరిగిపోతున్న చోరీలు

# వాసంతి అస్థికలైన చూపించండి

- నంద్యాల జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- చెక్కుతో చేతులు దులుపుకున్న కూటమి ప్రభుత్వం
- పిల్లల చదువులు మేమే చదివిస్తాం.. దారా సుధీర్
- బాధిత కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేసిన వైసిపి నాయకులు

## ప్రసవానికి వస్తే..
# ప్రాణాలు తీశారు..!

- వైద్యం వికటించి బాలింత మృతి..
- మృతదేహంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రి ముందు ధర్నా
- డాక్టర్ల నిర్లక్ష్యమే కారణం అంటున్న మృతురాలి బంధువులు
- తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్


మృతదేహంతో వైద్యశాల ముందు ధర్నా చేస్తున్న బంధువులు

# వందగల్లులో కులాల మధ్య చిచ్చు రేపుతున్న భూవివాదం

**కోసిగి మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా భూవివాదాలు, కులాంత వివాహాలు వంటి వాటితో కులాల మధ్య చిచ్చు రగిలి ఒకరిపై ఒకరు దాడులుచేసుకొని హత్యలు చేసుకునే సంఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి.దానిలో భూ వివాదం వల్ల కూడా కులాల

మిగతా 2లో

- దళితులకు ఉన్నత వర్గాలకు మధ్య వార్
- భూమి మాదే అంటూ ఒకరు-లేదు మాదే అంటూ మరొకరు
- 2004 నుండి 2024 వరకు రెండు వర్గాల మధ్య పోరు
- హైకోర్టు ఆదేశాలు ఉన్నా బాధితులకు న్యాయం జరుగలేదంటూ మొర


పొలంలో ట్రాక్టర్‌కు అడ్డంగా కూర్చున్న దళిత వర్గాలు

సూర్య



# ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉంటాం..

(మొదటి పేజీ తరువాయి)

వాటిని స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా ముందుకు సాగుతున్నాని చెప్పారు. ఇందులో భాగంగానే శ్రీనివాస నగర్‌లో సాయిబాబా ఆలయానికి సంబంధించి అభివృద్ధి పనులకు 10 లక్షల రూపాయలు, నగరంలోని మార్వాడి సామాజిక వర్గానికి చెందిన పాఠశాలకు లక్ష 50 వేల రూపాయలను తమ టిజివి గ్రూపు తరఫున విరాళంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్యవైశ్యులందరూ సేవా కార్యక్రమాలు చేసేందుకు తమ పిల్లలను సైతం ప్రోత్సహించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చిన సేవా కార్యక్రమాలు చేసేందుకు మొట్టమొదటిగా ముందుకు వచ్చేది ఆర్యవైశ్యులు అని, ఇది ఎన్నో సందర్భాల్లో నిరూపితమైందని వెల్లడించారు. ఇక రాజకీయంగా మంత్రి అయిన తర్వాత తనకు కేటాయించిన పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ రాష్ట్రానికి ముఖచిత్రం లాంటిదని ఆయన వెల్లడించారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల ను కల్పిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ప్రకటించారని, ఆ దిశగా అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు వద్ద ఉన్న ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలు రానున్నాయని, వాటిలో ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు ద్వారా తాను ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఓర్వకల్లు వద్ద డ్రోన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని ఆయన తెలియజేశారు. ఆర్యవైశ్యుల ఐక్యతను చాటేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని నిలిపేందుకు తన వంతుగా కృషి చేసినట్లు తెలిపారు. ప్రాచీన కాలం నుంచి చాలా సామాజిక వర్గాల్లో మతమార్పిడులు జరిగాయని కానీ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో మాత్రమే మతమార్పిడులు జరగకుండా పద్ధతి ప్రకారం ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. స్వాతంత్రం వచ్చాక కొన్ని సామాజిక వర్గాలు తమకు సంబంధించిన వ్యాపారాలను నిర్వహించి ధనమదంతో వేధింపులకు గురిచేశారని వివరించారు. 35 సంవత్సరాల క్రితం కర్నూలు నగరంలో కూడా ఆర్యవైశ్యులకు వేధింపులు ఉండేవని కానీ తన జోక్యంతో వాటికి ఫుల్ స్టాప్ పడిందని చెప్పారు. తాను జోక్యం చేసుకున్న



సమావేశానికి హాజరైన ఆర్యవైశ్యులు

తర్వాతే ఆర్యవైశ్యులను గౌరవించే సంస్కృతి ప్రారంభమైందన్నారు. అలాగే తమకు సంబంధించిన ఆలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండకుండా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. తన కుమారుడు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గతంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్యుల హక్కుల సాధన సమితి ద్వారా ప్రయత్నం చేశారని చెప్పారు. అయితే కొన్ని కారణాల వల్ల ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటుకు ఒప్పుకుని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అవి ప్రారంభం కాలేదని వెల్లడించారు. ఆర్యవైశ్యులకు ఆత్మగౌరవంతో పాటు వ్యాపార పరంగా ఉద్యోగ అవకాశాల పరంగా తమ వంతు సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ గోమాత సేవలో ముందుకు సాగాలని అన్నారు. గోమాతకు సేవ చేయడం అంటే తల్లికి సేవ చేసినట్లేనని ఆయన వెల్లడించారు. కర్నూల్ నగరంలో 900 నుంచి 1000 గోమాతలను తీసుకువచ్చి గోశాలలో పోషణ చేస్తున్నారని, ఇది రాష్ట్ర మంత్రి, తన కుమారుడు టీజీ భరత్, ఆయన మిత్రులకే సాధ్యమైందని ఆయన వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గ అభివృద్ధికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేని చెప్పారు. అనంతరం కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ బహుమతులను అందజేశారు. అలాగే కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వారందరిని ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సామాజిక వర్గం ప్రముఖులు పాల్గొన్నారు.

# కప్పట్రాళ్ల @యురేనియం

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :**

యురేనియం ఈ పేరు గతంలో ఎక్కడో ఒక చోట ఏదో ఒక ప్రాంతంలో వినిపించిన పేరు దీనిపై ఎవరికి ఎక్కువ అవగాహన కూడ లేదు. అసలు యురేనియం అంటే ఏమిటి దాని ప్రభావం ఎలా ఉంటుందో సామాన్య ప్రజలకు పెద్దగా తెలియదు. అయితే ప్రస్తుతం యురేనియం పేరు వినపడగానే ముందుగా కర్నూలు జిల్లా దేనవకొండ మండలంలోని కప్పట్రాళ్ల గ్రామం గుర్తుకొస్తుంది. ఒకప్పుడు ఫ్యాక్షన్ గ్రామంగా రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన కప్పట్రాళ్ల ఫారెస్టులో నేడు దేశానికి అవసరమయ్యే విలువైన అతి ప్రమాదకరమైన విష పూరిత యురేనియం ఉన్నట్లు శాస్త్రవేత్తలు కనుకొన డం దేవనకొండ మండలం ప్రజలకు మింగుడు పడటంలేదు. అయితే 2017లోనే యురేనియం తవ్వకాలకు అనుమతులు వచ్చాయని నాడు కప్పట్రాళ్ల ఫారెస్టులో దాదాపు రెండు నెలలుపైగా మకాం వేసిన శాస్త్రవేత్తలు గతంలోనే దాదాపు 20 పైగా బోర్లు వేసి పరీక్షించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ఆ సమయంలో గ్రామానికి చెందిన కొందరికి పూర్తి సమాచారంతో పాటు వారికి కొంత సొమ్మును కూడ ఆ సిబ్బంది అప్పచెప్పినట్లు చర్చించుకుంటున్నారు. ఆ పరీక్షలలో ఇది వరకు అనేక ప్రాంతాలలో చేపట్టిన యురేనియం తవ్వకాలలో కంటే మెరుగైన క్వాలిటీ యురేనియం కప్పట్రాళ్ల ఫారెస్టులోనే ఉందని తేలినట్లు సమాచారం. కాబట్టి కేంద్రం తప్పని సరిగా తవ్వకాలు చేపడుతారని తవ్వకాలు చేపడితే ముఖ్యంగా కప్పట్రాళ్లతో పాటు సమీపంలో ఉన్టువంటి పి.కోటకొండ,బేతపల్లి,చెల్లెలిచెలిమిల,బంటుపల్లి, మాధాపురం,ఓబులాపురం, నెల్లిబండ, జిల్లెడుబుడక ల,పల్లెదొడ్డి,కె.వెంకటాపురం,గుడిమిరాళ్ల, గుండ్లకొండ, కరివేముల,ఈదులదేవర బండ గ్రామాలకు యురేనియం ప్రభావం తీవ్రంగా ఉంటుందని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. యురేనియం తవ్వకాలు చేపడితే ఈ గ్రామాలతో పాటు దాదాపు 30లోమీటర్ల ప్రాంతం వరకు ప్రమాదంలో పడనట్లేనని చర్చించుకుంటున్నారు. దీని వలన ఆయా గ్రామాలలో ఎలాంటి పంటలు రాకపోగా ఆ విష పూరిత వాతావరణం నేపథ్యంలో ప్రజలు కూడ అనారోగ్యాలకు గురవుతారని దీంతో గత్యంతరం లేక తమ ఆస్తులను పుట్టిన గ్రామాలను వదిలి వెళ్లాల్సి వస్తోందని ఆవేధనను వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా ప్రస్తుతం కడప జిల్లాలో యురేనియం తవ్వకాలు చేపడుతున్న ప్రదేశంలోని ఫోటోలను పోషల్ మీడియా,యుట్యూబ్‌లలో చూస్తూ మన పిరిస్థితి కూడ ఈ విధంగా ఉంటుందని భయభ్రాంతులకు గురవుతున్నారు. అయితే రాజకీయ నాయకులు మాత్రం ఇందులోనూ తీసిపోలేదు దీన్ని కూడ ఒక రాజకీయ క్రీడగా వాడుకొనేందుకు సిద్ధమయ్యారు. ప్రజలకు ధైర్యం చెప్పాల్పింది వదిలి వారి హయాంలో అనుమతులంటే వారి హయాంలోనే అనుమతులంటూ విమర్శలు చేసుకుంటున్నారే తప్ప జరుగుతున్న పరిస్థితులను బట్టి కలిసికట్టుగా వెళ్లకుండా రాజకీయాలు చేస్తున్నారు. అయితే మా గ్రామం ఫారెస్టులో ఎలాంటి తవ్వకాలు జరగనివ్వమంటూ కప్పట్రాళ్ల గ్రామంతో పాటు ఆయా సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు,రైతులు మూకుమ్మడిగా ఆంధోళనలు మొదలు పెట్టారు. తవ్వకాలు పేరుతో మా గ్రామంలోకి ఎవ్వరు వచ్చినా వారి అంతు చూస్తామంటూ హెచ్చరిస్తున్నారు. మా పంటలను,గ్రామాలను కాపాడుకునేందుకు ఎంత వరకు అయినా వెళతామని ఇందులో మా ప్రాణాలు పోయినా వెనకడుగు వేసేది లేదని సూచిస్తున్నారు. ఇందులో బాగంగా శనివారం కప్పట్రాళ్ల స్టేజి నందు భారీ సంఖ్యలో చేరుకొని రోడ్డును దిగ్బంధన చేశారు. విషయం తెలుసుకున్న అధికారులు పత్తికొండ ఆర్డీఓ ద్వారా ప్రస్తుతం విరామం కల్పిచారు. అయితే నేడు సోమవారం ఈ విసయంపై జిల్లా కలెక్టర్ కప్పట్రాళ్ల గ్రామానికి చేరుకుని వివరిస్తారని సమాచారం. మరి ఇందులో ఎటువంటి ట్విస్టు ఉంటుందో నేడు ఏం జరగనుందో వేచి చూడాలి. ఏది ఏమైనా మండల ప్రజలు మాత్రం యురేనియం తవ్వకాలు జరుగకుండా అడ్డుకునేందుకు తమ కుటుంబ సభ్యులతో కలిసి అన్ని విధాలుగా సిద్ధమైనట్లు విశ్వశనీయ సమాచారం.

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే తాటతీస్తా..

**జలదుర్గం ఎస్సై నాగార్జున**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** జలదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో ఎవ్వరైనా అసాంఘీక కార్యకలాపాలైన మట్కా, సారా, పేకాట వంటివి నిర్వహిస్తే అటువంటి వారి తాటతీస్తానని జలదుర్గం ఎస్సై నాగార్జున హెచ్చరించారు. ఈ సందర్భంగా జలదుర్గం పోలీసుస్టేషన్ ఆవరణం నందు ఆదివారం రౌడీషీటర్లకు, మట్కా బీటర్లకు, సారా విక్రేతలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

# మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేసి సామూహిక అభిషేకాలను నిర్వహించారు.

**విద్యుత్తు కాంతులతో విరాజిల్లుతున్న మహానంది:** మహానంది పుణ్య క్షేత్రం విద్యుత్తు కాంతులతో విరాజిల్లుతోంది. కార్తీక మాసాన్ని పురష్కరించుకొని ఆలయమంతా విద్యుత్తు కాంతులతో అలంకరించారు. దీంతో ఆలయమంతా విద్యుత్తు కాంతుల వెలుతురులతో కళకళలాడుతోంది.



# వందగల్లులో కులాల మధ్య చిచ్చు రేపుతున్న భూవివాదం

(మొదటి పేజీ తరువాయి)

మధ్య చిచ్చురేగి హత్యలు జరిగిన సంఘటనలు ఆధారంగానే కోసిగి మండలంలోని వందగల్లు గ్రామంలో దళితులకు, ఉన్నత వర్గ కులాల మధ్య భూవివాద సమస్య కులాల మధ్య చిచ్చురేపి దాడులు లేక హత్య లు జరిగే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. వివరాలలోకి వెళితే వందగల్లు గ్రామంలోని సర్వేనెంబర్ 28ఎ లో కాపు హనుమంతురెడ్డి సన్‌ఆఫ్ నాగిరెడ్డి అనే వ్యక్తి పేరు మీద 3.27 ఎకరాలు అడంగల్‌లోను, ఆర్‌ఓఆర్, 1బి వాటిలో అతనిపేరు మీదుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు అయ్యింది. అదే సర్వేనెంబర్‌లో దళిత వర్గానికి చెందిన మద్రాసు పెద్దభీమయ్య, చిన్నభీమయ్య, తాయన్న అనే కుటుంబ సభ్యులు ఆ భూమి మాకు సంబంధించినదని ఇరువర్గాల మధ్య 2004 నుండి వార్ కొనసాగుతుంది. 1986సంవత్సరంలో ఈడిగ లక్ష్మీదేవి అనే విఆర్ఓ భార్య దళిత వర్గాలకు చెందిన వారికి అగ్రిమెంట్ రూపంలో ఆ పొలంను రాసి ఇచ్చినట్లు దళితుల వాదన వినిపిస్తుంది. అయితే 1998లో అదే ఈడిగ లక్ష్మీదేవి తన భర్త ప్రభు త్వ అధికారిగా ఉండడంతో తిరిగి ప్రభుత్వానికే రాసి ఇచ్చినట్లు రెవె న్యూ రికార్డుల్లో కూడా ఉన్నట్లు బాధితులు కాపు హనుమంతురెడ్డి వాపో తున్నారు. 1999లో తెలుగుదేశంపార్టీ పాలనలో ఎమ్మెల్యేగా దివంగత బి.వి.మోహన్ రెడ్డి, తహశీల్దార్ లేట్ వెంకోబరావ్ చేతులు మీదుగా కాపు హనుమంతురెడ్డి భార్య శకుంతలమ్మ పేరుమీదుగా డి–పట్టా అందజేశారన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు పొలంను సాగుచేసు కుంటున్నామన్నారు. 2004సంవత్సరంలో ఆ పొలం మాదంటూ దళిత వర్గానికి చెందినవారు అడ్డగించడంతో కోర్టును ఆశ్రయించామని కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో పొలం సాగుచేసుకోవడం జరిగిందని తెలిపారు. మళ్ళీ దళిత వర్గానికి చెందినవారు అడ్డగిం చడంతో రెవెన్యూ రికార్డుల ప్రకారం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామ-వార్డు సచివాలయ శాఖ
APESD AA 42316683
Application No: ADL012253691182
Date : 27/12/2022

శకుంతలమ్మ పేరుమీదుగా ఆర్‌ఓఆర్ రికార్డు

గా హైకోర్టును ఆశ్రయించడంతో డిగ్రీ ఆర్డర్, ప్రైవేట్ ఇన్‌జంక్షన్ ఆర్డర్‌ను పోలీసు బందోబస్తును కూడా కల్పించి పొలంను సాగు చేసుకోవాడనికి హనుమంత రెడ్డికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇచ్చినా.. ఇప్పటి వరకు న్యాయం జరుగలేం దంటూ వాపోతున్నారు. అలాగే దళిత వర్గానికి చెందిన వారు తమ తాతల ఆస్తి అని ఇది మాకే చెందుతుందని పొలంలో సాగుచేయనియ్య కుండా హనుమంతరెడ్డికి అడ్డుపడుతూనే ఉన్నారు. 2004నుండి 2024వరకు ఈ సమస్య ఉండడంతో గ్రామంలో ఏమి జరుగుతుం దో అని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కాని అధికారయంత్రాంగం మాత్రం తూ..తూ..మంత్రంగా పొలాల్లోకి వెళ్ళడం రావ డం చేయడం తప్పా.. ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల గ్రామం లో పెద్ద ఘర్షణ జరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. ఈ భూవివాద సమస్య ఎంతవరకు దారి తీస్తుందో తెలియని పరిస్థితుల్లో వందగల్లు గ్రామస్తులు ఉన్నారు. అలాగే 28ఎ సర్వేనెంబర్‌లో దాదాపుగా 50ఎకరాలకుపైగా విస్తీరణలో ఉంది. దానిలో 1ఎకరా భూమి క్లైమ్‌కాని విస్తీరణ అనే రెవెన్యూ రికార్డులో ఉండడంతో ఆ క్లైమ్‌కాని విస్తీరణ భూమి ఎవరికి సంబంధించినదో తెల్చాల్సిన విషయం రెవెన్యూ అధికారుల బాధ్యత. కాని ఇంత సమస్య ఉన్నా..రెవెన్యూ అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. హైకోర్టు తీర్పును పోలీసుల దృష్టికి తీసుకెళ్ళగా పోలీసులు పొలంలోకి వెళ్ళి దళిత వర్గాలకు హను మంతరెడ్డికి కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మీదగ్గర హక్కు పత్రాలుంటే కోర్టు నుండి ఆదేశాలు తీసుకురావాలని పొలాల్లో హను మంతురెడ్డి పనులకు అడ్డగించరాదని సర్ధిచెప్పినా పట్టించుకోవ డలేదని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి గ్రామంలో కుల చిచ్చు రగలకుండా సంబం ధిత అధికారులు మేల్కొని గ్రామం ప్రశాంతంగా ఉండేవిధంగాచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



హైకోర్టు ఆర్డర్‌ను చూపిస్తున్న బాధితుడు హనుమంతరెడ్డి

# చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్

## – సొత్తు స్వాధీనం



నిందితున్ని అరెస్ట్ చేసి వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** గత నెల 18న శిరివెళ్ళ పోలీసుస్టేషన్ పరిధిలోని గోవిందపల్లెలో జరిగిన చోరీ కేసులో ముద్దాయి పగిడి నరసింహను శిరివెళ్ళ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా విలేఖరుల సమావేశం నిర్వహించి వివరాలను తెలిపారు. గోవిందపల్లె గ్రామానికి చెందిన బద్రి శ్రీనివాసులు గత నెల 18న ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్ళగా అదే గ్రామానికి చెందిన పగిడి నరసింహ ఇంటికి తాళం పగులగొట్టి ఇంట్లోని బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్ళాడు. మధ్యాహ్నం పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన శ్రీనివాసులు ఇంట్లో దొంగతనం జరిగిందని నిర్ధారించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల ఎఎస్పీ యుగంధర్ బాబు సూచనల మేరకు ఆళ్ళగడ్డ డిఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో శిరివెళ్ళ సిఐ వంశీధర్, ఎస్సై చిన్న పీరయ్యలు సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం వేట ప్రారంభించారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఫైర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న టీ స్టాల్‌లో నిందితుడు ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితున్ని తమదైన శైలిలో విచారణ చేయగా దొంగతనం తానే చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి బంగారు తాళిబొట్టు, నెక్లెస్, కమ్మలు, ఉంగరంతోపాటు రూ.7.8 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసును చేదించిన సిఐ వంశీధర్, ఎస్సై చిన్న పీరయ్య, సిబ్బందిని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రత్యేకంగా అభినందించారు.

# ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే సహించం



పూజలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న శివ యోగేంద్ర స్వామీజీ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** కొలను భారతిలో కొలువు దీరిన సరస్వతీ అమ్మవారు ఎంతో మహిమగల దేవతని ఈ ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే తాము సహించమని కాకనూరు శారద మఠం పీఠాధిపతి శివ యోగేంద్ర సరస్వతీ స్వామీజీ తెలిపారు. ఆదివారం కొలను భారతి క్షేత్రాన్ని సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సమీపంలో క్షుద్ర పూజలు జరిగాయన్న ప్రచారం జరుగడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి ఏం జరిగిందన్నదానిపై సమాచారం తెలుసుకున్నారు. పవిత్రమైన కొలను భారతి క్షేత్రంలో అమావాస్య రోజు అర్ధరాత్రి వేళ ఆలయ అధికారులకు సమాచారం లేకుండా ఇతరులు ఎలా పూజలు చేసుకుంటారని ప్రశ్నించారు. సిబ్బంది పొంతనలేని సమాధానం చెబుతుండడంతో వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేస్తున్న పురోహితులు సిబ్బంది వల్లనే ఇలా జరుగుతున్నాయని దేవాదాయ శాఖాధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో సీసీ కెమెరాలున్నా పనిచేయడం లేదన్నారు. ఆలయంలో కూడా పూజలు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయన్నారు. దీనివ లన భక్తులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై జిల్లా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు, దేవాదాయ శాఖ మంత్రికి కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# నడి రోడ్డుపై గొయ్యి

## – ఇందులో పడ్డారా ... డెత్ గ్యారంటీ

## – దినదిన గండంగా ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనదారులు



రోడ్డుపై మనిషి లోతు పడిన గొయ్యి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు కోయిలకుంట్ల ప్రధాన రహదారిలో పుచ్చకాయలపల్లె గ్రామం సమీపంలో చర్చి దగ్గర రోడ్డుపై కల్వర్టు నిర్మించారు. ఈ కల్వర్టుపై నాలుగు ప్రక్కల గొయ్యిలు ప్రమాదకరంగా మారాయి. ఒక గొయ్యి పూర్తిగా మనిషి లోతు ఏర్పడింది. ఈ రహదారిపై ప్రతిరోజు వందలాదిగా ద్విచక్ర వాహనాలు, ఆర్టీసీ బస్సులు రద్దీగా తిరుగుతుంటాయి. నిత్యం ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు గమనిస్తున్నారు. కానీ ఈ రోడ్డుపై కొత్త వారు ఎవరైనా వెళ్తే ప్రమాదానికి గురవడం ఖచ్చితంగా జరుగుతుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈ విషయం గమనించి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అవగాహన లేని ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రాజకీయంగా ఎలాంటి అవగాహన లేని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మా కుటుంబంపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని మాజీ జడ్పీటిసి సభ్యులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.కప్పట్రాళ్ల పారెస్టులో యురేనియం తవ్వకాలకు గత టిడిపి ప్రభుత్వంలో దేవనకొండ యంపిపిగా ఉన్న రామచంద్రనాయుడు తీర్మాణం ఇచ్చారని మీడియా ముందు ఎమ్మెల్యే విరుపాక్షి ఆరోపణలు చేయడంతో ఆదివారం ఆమె భర్త రామచంద్రనాయుడుతో కలిసి స్థానిక టిడిపి కార్యాలయంలో విలే కలరుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడు కుటుంబం రాజకాయంగా ఎన్ని పదవులు చేపట్టినా అవినీతి రహిత పాలన చేసి మచ్చలేని కుటుంబంగా నిలిచిందని అలాంటిది యురేనియం తవ్వకాలు చేపట్టేందుకు తమ గ్రామాలను నాశనం చేసుకునే విధంగా ఎలా అనుమతులు ఇస్తామని మండి పడ్డారు.కేంద్ర ప్రభుత్వాలకు మా అనుమతులు అవసరమా కేవలం రాజకీయ లబ్ది పొందేందుకు ఇలాంటి అవగాహన లేని ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.గ్రామాలు అన్ని విధాలుగా నష్టపోతారంటే మేము కూడ మండల ప్రజల తరపున ఎంత వరకైనా పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడిగింజల రంగన్న, మల్లయ్య, మల్లికార్జునగౌడ్, చెన్నమనాయుడు, రాజశేఖర్‌గౌడ్, మలకన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ స్పాట్

## కరెంట్ షాక్‌తో రైతు మృతి



మృతి చెందిన కురువ దూలప్ప

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండలంలోని అరికెర గ్రామానికి చెందిన కురువ దూలప్ప తన పొలంలో మోటార్ పంపు ను ఆన్ చేయడానికి వెళ్లగా అప్పటికే మోటార్ కు కరెంట్ సరఫరా కావడంతో కరెంట్ షాక్ తగలి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి కరెంట్ సరఫరాను అపి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందారని కుటుంబ సభ్యులకు తెలిపారు.మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు. తెలుగుదేశం పార్టీలో గ్రామ అధ్యక్షుడిగా పనిచేసిన దూలప్ప మృతి చెందడంతో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, సర్పంచ్ నాగరాజు,మల్లేష్,ఈ రన్న, ఆనంద్,గోవింద్ లు సానుభూతి తెలిపారు. ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.

## ప్రమాదవశాత్తు మిషన్‌లో పడి వ్యక్తి మృతి



మృతి చెందిన వడ్ల సురేష్ ఆచారి

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో వడ్ల సురేష్ ఆచారి (28) ప్రమాదవశాత్తు ఫ్యాక్టరీ మిషన్‌లో పడి మరణించాడు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో రాజ వర్ధన్ కాంట్రాక్టు పరిధిలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న కడప జిల్లాకు చెందిన మైలవరం మండలం దన్నవాడకు చెందిన వడ్ల సురేష్ ఆచారి క్రషర్‌లో పడి మృతి చెందాడు ఈ సంఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. ఈ ఘటనపై పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకుంట్లలోని సుంకులమ్మ వీధికి చెందిన సుమలత అనే మహిళను అదనపు కట్నం కోసం వే ధిస్తున్నారని పోలీసులను ఆశ్రయించారు. కోవెలకుంట్ల పోలీసుల వివరాల మేరకు సుమలత అనే మహిళను 2021 సంవత్సరంలో రామాంజనేయులు అనే వ్యక్తితో వివాహం జరిగింది. గత రెండు నెలల నుంచి అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, అత్త, మామలు వేధిస్తుండడంతో పుట్టింటికి చేరిన బాధిత మహిళ ఆదివారం కోవెలకుంట్ల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కోవెలకుంట్ల ఎస్ఐ మల్లికార్జు రెడ్డి భర్త, అత్త, మామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 27 మంది పేకాటరాయుళ్ళు అరెస్టు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా మండలంలో పేకాట ఆడుతున్న స్థలాలపై దాడులు నిర్వహించగా 27 మంది పేకాట రాయుళ్ళను అరెస్టు చేసి వారి వద్ద రూ.49,490 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బాలనరసింహులు ఆదివారం తెలిపారు.మండల పరిధిలోని గజహళ్లి,హెబ్బటం,ఎల్లార్తి,హొళగుంద గ్రామాలలో పేకాట ఆడుతుండగా పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించి పేకాట రాయళ్ళను అరెస్టు చేసి నగదుతో పాటు రెండు మోటార్ బైక్‌లను సీజ్ చేసి వారిపై కేసును నమోదు చేసినట్లు తెలిపారు.

# 5వ తేదీ నుండి అవధూత స్వామి వారి ఆరాధన ఉత్సవాలు



అవధూత సుబ్బారెడ్డి స్వామి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో కుందూ నది తీరాన వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆశ్రమంలో శివైక్యం పొందిన అవధూత బొమ్మన వెంకట సుబ్బారెడ్డి స్వామి వారి 21వ ఆరధన ఉత్సవాలు నవంబర్ 5,6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు మహనంది స్వామి, నాగేష్ స్వామి తెలిపారు.

# మంచిమనసును చాటుకున్న తిక్కారెడ్డి

## – చిన్నారికి చేయూత

## – 10లక్షల చెక్కు అందజేసిన శ్రీనివాసరెడ్డి



బాధితుడి తండ్రికి చెక్కును అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కోసిగి గ్రామానికి చెందిన నితిన్ అనే బాలుడికి తలసేమియా అనే వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి 10లక్షల సహాయంను తెలుగుదేశంపార్టీ జిల్లా ఇన్‌చార్జి తిక్కారెడ్డి మంచిమనసును చాటుకొని తమవంతు చేయూతనందించారు. కోసిగి గ్రామంలోని ఆటో డ్రైవర్ ఉప్పర శ్రీనివాసులు, లక్ష్మీ అనే దంపతులకు చెందిన రెండవ కుమారుడైన నితిన్‌కు తలసేమియా వ్యాధితో బాధపడుతూ ఉండడం జరిగింది. ఆ వ్యాధి చికిత్సకు దాదాపుగా 25లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు ఏమిచేలేక దాతలకోసం ఎదురుచూశారు. పత్రికా ప్రకటనలో రావడంతో కోసిగి తెలుగుదేశంపార్టీకి చెందిన పెండాల్ భరద్వాజ్‌శెట్టి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో వారు స్పందించి రాష్ట్ర మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన స్పందిస్తూ బాలుడి చికిత్స కొరకు 10లక్షల రూపాయలు చెక్కును బాధితుల కుటుంబానికి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా అందజేశారు. మిగతా ఖర్చులను భరించేందుకు కృషిచేస్తామని తెలుగుదేశం నాయకులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సహాయం అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారాలోకేష్‌కు, తిక్కారెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు భరద్వాజ్‌శెట్టి, హనుమంతు పాల్గొన్నారు.

సూర్య





కడమల కాల్వ బాధితునికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** -వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నా రోగుల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిణీ చేశారు.10 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.6లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చచేశారు.అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమన్నారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహ రెడ్డి,బైరెడ్డి మధు సుధన్ రెడ్డి, పెద్ద దేవలపురం కృష్ణారెడ్డి, కడమలకాల్వ భూపాల్,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

### కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో

## పాణ్యం ఎమ్మెల్యే దంపతులు



గౌరు దంపతులకు సన్మానిస్తున్న ఇఓ

**పాణ్యం, మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవ కేత్రంలో పాణ్యం మండలం యస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమమణేశ్వర స్వామి వారిని పాణ్యం నియోజక వర్గం శాసన సభ్యులు గౌరు చరితా రెడ్డి, గౌరు వెంకట రెడ్డి దంపతులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఓ యం.రామక్రిష్ణ , ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నారాయణ స్వామి, సురేశ్ శర్మ , గ్రామ మండల నాయకులు మిలటరి సుబ్బారెడ్డి , బాణ శ్రీనివాస రెడ్డి, మద్దురు జయరామి రెడ్డి , రమణ మూర్తి, పురుషోత్తం రెడ్డి, తదితరులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి శ్రీ స్వామి వారికి అభిషేకము, అర్చనలు, నిర్వహించిన అనంతరం పూలమాలలు, శాలువాలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి ప్రసాదము వితరణ జేశారు. వీరి వెంట పాణ్యం పోలీసులు , మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో

## వినాయక విగ్రహ ప్రతిష్టాపన

★ ప్రాణప్రతిష్ట చేసిన అజాత శంభులింగ శివచార్యులు





**హొళగుంద, మేజర్‌న్యూస్ః** హొళగుందకు కిలో మీటర్ దూరంలో ఉన్న అరగహారం ఆంజనేయస్వామి దేవాలయం లో ఆదివారం నూతన వినాయక విగ్రాహ ప్రతి ష్టాపన, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రాలతో దేవాలయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. హాలహర్వి మండలం జంగమర హోసళ్ళి గ్రామం అజాత శంభులింగ శివచార్యులు హాజరై వినాయక విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం, కళస పూజా,మహమంగళారతి పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి సుప్ర బాతసేవా, పంచామృతాభిషేకం,ఆకులపూజా విశేషంగా చేశారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసా దాలు అన్నధాన ప్రసాదం అందించారు.కార్యక్రమంలో భక్తులు, కమిటి సభ్యులు హాజరైయ్యారు.

### కార్తీక మాసంలో విశేష పూజలందుకుంటున్న

## రుద్ర కోటేశ్వరుడు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు వెలుగోడు ప్రధాన రహదారిలో నల్లకాల్వ గ్రామానికి 15 కిలో మీటర్ల దూరంలో ప్రముఖ శైవక్షేత్రం రుద్ర కోటేశ్వరుడు. ఈ క్షేత్రంలో మహాశివరాత్రితోపాటు కార్తీక మాసంలో భక్తుల నుంచి విశేష పూజలందుకుంటున్నాడు. 1935లో ఈశ్వరుడు స్వయంభు లింగ రూపంలో వెలిశాడని పురాణ గాథలు చెబుతున్నాయి. పూర్వము రావణ సంహారానంతరం శ్రీరామచంద్రులు ఈ మహా క్షేత్రాన్ని సందర్శించి తరించినట్లు చరిత్ర చెబుతుంది. బ్రహ్మాది దేవతలు, మహర్షులు నిత్యం దర్శించుకుంటారని ప్రజా వాక్కు. శ్రీ లక్ష్మీ సమేతుడి విష్ణుమూర్తి రుద్రకోటేశ్వరున్ని దర్శించుకుంటారని స్థల మహిమ చెబుతున్నది. ఈ క్షేత్రమునకు ఈశాన్యపు దిక్కున కల్ప వృక్షమునకు 5 కొమ్మలు బూడద రంగులో కలవు. ఈ చెట్టును ఎక్కడ తాకినను పాలు శ్రవించును. ఈ చెట్టు కింద ఒక సిద్దుడు తపస్సు చేసినట్లు పురాణాలు చెబుతున్నా యి. ఈ చెట్టును పూజించిన వారికి సంతాన ప్రాప్తి కలుగునని అందరి మాట. కార్తీక మాసం సందర్భంగా రుద్రకోడూరులో ఈ నెల 1వ తేదీ నుంచి డిసెంబర్ రెండో తేదీ వరకు కార్తీక మాస పూజలు నిర్వహించబడునని దేవాలయ కమిటి నిర్వాహకులు రాఘవ రావు తెలిపారు. 15వ తేదీన జాగరణ సందర్భంగా భజన కార్యక్రమం, కార్తీక దీపోత్సవం, బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటకం ఉంటుందని తెలిపారు.



రుద్ర కోటేశ్వరస్వామి



ప్రముఖ శైవక్షేత్రం రుద్రకోటేశ్వర స్వామి దేవస్థానం

### విద్యార్థులను తమ పిల్లలుగా చూసేవారే

## నిజమైన ఉపాధ్యాయులు

- గురుకుల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి,
- ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి సేవలు గురుకులాలకు ఎంతో అవసరం



**ఆలూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థు లను ఉపాధ్యాయులు తమ పిల్లలుగా భావించి బోధన చేసినప్పుడే గురుకులంలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా గురుకుల కో ఆర్డినేటర్ ఐ.శ్రీదేవి అన్నారు.ఆదివారం కర్నూల్ లో అరికెర గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి పదవీవిరమణ వేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి సేవలు గురుకుల పాఠశాలకు ఎంతో అవసరం అని ఆయన సహకరిస్తే వారితో ప్రత్యేక క్లాసులు ఇప్పించడానికి సిద్ధమని అన్నారు. సి.బెలగల్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస రెడ్డిని అరికెర గురుకులానికి నాలుగు నెలల తాత్కాలిక ప్రిన్సిపాల్ విధులకు పంపగా దిగ్విజ యంగా రెండు సంవత్స రాలు పనిచేసి తోటి ఉపాధ్యాయులతో మంచిపేరు సంపాదించారని అన్నారు.అరికెర పాఠశాల ను జిల్లాలో ఉన్నత స్థానంలో నిలబెట్టారని సినిమా వాల్,ఇతర సౌకర్యాలకు సొంత నిధులు వెచ్చించారని అన్నారు.శని,ఆదివారల్లో తానే స్వయంగా పాఠశాలలో ఉండేవారని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించుటలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు.ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి ,భార్య ఇద్దరూ గురుకులాల్లో వేర్వేరు పాఠశాలలో పనిచేస్తున్న ఎప్పుడూ కూడా విద్యార్థులతో కానీ ఉపాధ్యాయులు తో కానీ ఆవేశాలకు లోనుకాకుండా నడచుకున్నారని అన్నారు.తన రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్ లను కూడా పదవీవిరమణ అయిన నెల తర్వాత సంభందిత పత్రాలు అందించారని అన్నారు.ఆయన తన అశేష జీవితాన్ని భార్య,కుమారులు, మనుమలుతో సంతోషంగా జరుపుకోవాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయులు మనోరాజ్, మురళి, అచ్చెన్న, లక్ష్మన్న, ప్రదీప్, సుధాకర్ బాబు, కిష్టప్ప, తిమ్మప్ప,రవి లు పాల్గొన్నారు.

## వైభవంగా హిందూ కార్తీక వనభోజనాలు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** సురభి గోశాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వైభవంగా హిందూ కార్తిక వనభోజనాలు ఆదివారం నిర్వహించారు. మండల పరిధిలోని కాల్వబుగ్గ గ్రామంలో ని సురభి గోశాల ట్రస్ట్ భారతీయ స్ఫూర్తి కేంద్రం నిర్వహించిన వన భోజనాల కార్యక్రమానికి వికాస భారతి సంఘటన కార్యదర్శి నాగేంద్రప్రసాద్ న్యూఢిల్లీ భారతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు విజయభారతి, ప్రాంత కార్యదర్శి జాతీయ సాహిత్య పరిషత్ మావుడూరు సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ముందుగా 10 గంటలకు హనుమత్ హెూమం తో ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమందరం ఒకే తల్లి బిడ్డలు ఒకే సంస్కృతికి వారసులం అనే భావన బలపడి ఒక శక్తిగా ఎదిగి ఒకరిగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సురభి గోశాల ట్రస్ట్ సభ్యులు నాగేంద్ర భక్తులు పాల్గొన్నారు.



## జనవరి 5న హైందవ శంఖారావం

### - ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవాహ మాన్య వేణుగోపాల్‌నాయుడు

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఏడాది జనవరి 5న హైందవ శంఖారవం కార్యక్రమం విజయవాడ మహానగరంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రాంత(రాష్ట్ర) కార్యవాహ మాన్య వేణుగోపాల్‌నాయుడు అన్నారు. ఆదివారం నగరంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో వివిధ క్షేత్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న లౌకిక రాజ్యంలో అన్ని మతాలను సమానంగా చూడాలన్న భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కును కాలరాస్తూ గత భారత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రార్థన స్థలాలు, ఆస్తుల విషయంలో ఇతర మతాలకు విపరీతమైన స్వేచ్ఛను ఇ స్తూ అదే సమయంలో



మాట్లాడుతున్న వేణుగోపాల్‌నాయుడు



సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు

అత్యధిక వర్గానికి చెందిన హిందువుల దేవాలయాలపై మాత్రమే ప్రభుత్వం నియంత్రణ ఉండటం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో హిందూ దేవాలయాలపై ప్రభుత్వ అజమాయిషీ పూర్తిగా తొలగించేంతవరకు ఈ ఉద్యమం ఆగదన్నారు. విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం కో-కన్వీనర్ ఎర్రం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడతూ కర్నూల జిల్లా నుంచి గ్రామగ్రామాన హిందూ బంధువులు హైందవ శంఖారావం బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ విభాగ్ కార్యవాహ రఘువీర్, జిల్లా సంఘచాలక్ ఎన్‌విఎస్.గుప్త, జిల్లా కార్యవాహ చంద్రశేఖర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి ప్రాణేష్, భారతీయ జనతా పార్టీ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, ఆదోని అధ్యక్షుడు టీసీ మద్దిలేటి, బసవగౌడ్, మాళిగి భానుప్రకాష్, హనుమంతరెడ్డి, ఆపస్ సత్యనారాయణ, ధర్మజాగరణ జోగయ్యశర్మ, ఈపూరి నాగరాజు, గూడూరు గిరిబాబు, వివిధ క్షేత్ర కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపీ నాయకుడు బాషను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని దేవనగర్‌కు చెందిన వైసీపీ నాయకుడు బాషను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం ఆయన కాలుకు ఫ్యాక్చర్ కావడంతో విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనతోపాటు కౌన్సిలర్లు కృష్ణమోహన్, చంద్రశేఖర్, వైసీపీ నాయకులు మురళి, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, కారు రవి, అమీర్, దాదాబాయ్, జాకీర్ హుసేన్ తదితరులు ఉన్నారు.

## నిబద్ధతకు పదోన్నతులు ప్రోత్సాహం

### – నగర మేయర్ బి.వై.రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్రబాబు



నియామక ఉత్తర్వులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులకు పదోన్నతులు అనేవి ప్రోత్సాహం లాంటివని నగర పాలక సంస్థ మేయర్ బి.వై.రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. సీనియర్ అసిస్టెంట్ల నుంచి సూపరింటెండెంట్లుగా పదోన్నతులు పొందిన కె.రామక్రిష్ణ, టి.అబ్దుల్‌వాజీద్‌లకు మేయర్, కమిషనర్ ఆదివారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. పదోన్నతి పొందడం అంటే బాధ్యత పెరగడమని, నగర పాలక కోసం మరింత కష్టపడి, తమతోపాటు సంస్థకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, సీసీ రవి పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా వేణుగోపాల్



పద్మశాలీయ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా గాజుల వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం పట్టణంలోని భద్రావతి భావనారుషి ఆలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా గాజుల ఎర్రయ్య, కోశధికారిగా ఆనంద్, 9మంది ఉపాధ్యక్షులుగా, 9మంది కార్యదర్శులుగా కమిటీ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమానికి పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు పుత్తా రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు చెన్నా వెంకటేశ్వర్లు, ఊకొట్టు వాసు, గాజులశంకర్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన జీవనం ఇతరులకు ఆదర్శప్రాయం కావాలి

### – జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్





మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** మన జీవనం ఇతరులకు ఆదర్శపాయం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్‌పాల్ అన్నారు. నగర శివారులోని అభయగిరిలో హెచ్‌ఐవి సో కిన పిల్లలకు లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ అధినేత జి.బి.ప్రవీణ్‌కుమార్, శంబు నీలిమ, హార్వార్డ్ ఇంటర్‌నేషనల్ మెడివర్సిటీ వెల్‌నుఎస్ హోమియో క్లీనిక్స్ సీఈవో, చైర్మన్ డాక్టర్ కుందవరం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు డీఈవో శామ్యూల్‌పాల్, అల్‌ఫ్రెడ్ ట్రస్టు వ్యవస్థాపకులు మల్లెల అల్‌ఫ్రెడ్‌రాజు హాజయ్యారు. ముందుగా పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ డాక్టర్లు కుందవరం, ప్రవీణ్‌కుమార్‌లు పిల్లలను దత్తత తీసుకొని వారికి జీవనం ఉన్నంతవరకు వైద్యచికిత్సతోపాటు విద్యాబోధన అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చరిత్రలో నిలిపోతాయని కొనియాడారు. భవిష్యత్తులో తాము సైతం పిల్లల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. డాక్టర్ అరుణ్ కుందవరం మాట్లాడుతూ ప్రతి మనిషిలో లోపాలను బట్టి తమ ఆలోచన స్థాయిని దిగజార్చుకోకూడదన్నారు. క్రమశిక్షణ ద్వారా లోపాలను సరిదిద్దుకోవచ్చన్నారు. మల్లెల అల్‌ఫ్రెడ్ రాజు మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం పిల్లలకు హోమియో మందులు అందించారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ శిల్ప, దీప్తి, లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ టీం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీకమాస వన భోజనం



మాట్లాడుతున్న విశ్వనాథం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఐఎంఎ భవనంలో ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వనాథం హాజరై మాట్లాడారు. కార్తీక మాస వనభోజనం మన సంప్రదాయమన్నారు. మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డీఎస్పీ మరూరు ఉపేంద్ర, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, యూరాలజిస్ట్ డాక్టర్ ముత్యశ్రీ, డాక్టర్ మధుబాబు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ నాగరాజు, యూనాని వైదుయలు నవీన్‌బాబు, ప్రముఖులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పంట భీమా ప్రీమియం చెల్లించాలి : ఏవో



వరి పంటను పరిశీలిస్తున్న ఏవో

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** రైతులు పంటల భీమా పరిహారం పొందాలంటే భీమా ప్రీమియం చెల్లించాలని ఏవో పవన్‌కుమార్ తెలిపారు. వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో సాగు చేసిన వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయినప్పుడు పరిహారం అందుకోవాలంటే పంటల భీమా ప్రీమియం రైతులే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ రుణాలు తీసుకోని రైతులు మరియు కౌలు రైతులు గ్రామ సచివాలయాలు, ఉమ్మడి సేవా కేంద్రాల ద్వారా పంటల భీమా ప్రీమియం చెల్లించవచ్చునన్నారు. పంటల వివరాలను జాతీయ పంటల భీమా పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే బ్యాంక్‌ల ద్వారా పంట రుణాలు తీసుకునే రైతులు భీమా ప్రీమియం మొత్తాన్ని బ్యాంక్‌లు మినహాయించుకుంటారన్నారు. డిసెంబర్ 15లోగా పంట భీమా ప్రీమియం చెల్లించాలని ఏవో పవన్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవోతోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర, పలువురు రైతులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## అన్నదానం ఎంతో భాగ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** అన్నదానం చేయడం ఎంతో భాగ్యమని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ పూజారి అన్నారు. నగరంలోని బళ్లారిచౌరస్తాలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష పరులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఎల్.మద్దిలేటి, ఎల్.మల్లికార్జున, ఎల్.పద్మావతి, ఎల్.జయరాముడు, ఎల్.లక్ష్మిదేవి, ఎల్.మహేష్ ఆర్థిక సహకారంతో స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# కర్నూలు గానగంధర్వుడు జాఫర్‌బాష





పాడుతా తీయగాలో పాటలు పడుతున్న జాఫర్‌బాష(ఫైల్‌ఫోటో)

- పాడుతా తీయగాలో ఎస్పీ బాలు చేతుల మీదుగా అవార్డు
- తన గాన గాత్రంతో స్రోతలను అలరిస్తూ
- 26అవార్డులు సొంతం చేసుకున్న జాఫర్‌బాష

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** రాతం, తాళం, పల్లవి అంటూ తన గానగాత్రంతో స్రోతలను అలరిస్తున్నాడు కర్నూలు కళాకారుడు జాఫర్‌బాష. ఆయన మాట మాధురం.. ఆయన పాట మాధుర్యం. తెలుగు, హిందీ, కన్నడ భాషలోల వేలాది పాటలు పాడారు. సుమారు 500లకుపైగా పాటల పోటీల్లో పాల్గొని 27అవార్డులను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుత వర్ధమాన గాయకులతో పోటీ పడుతూ తన గాత్ర సంగీతంతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు జాఫర్‌బాష. చిన్నప్పటి నుంచే జాఫర్‌బాషకు పాటలు అన్న, సంగీతం అన్న ఎంతో మక్కువ. తన 9ఏళ్ల వయసులోనే పాటలు పాడటం మొదలుపెట్టారు. పాఠశాల, కళాశాలల్లో అనేక పాటలు పాడి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. కర్నూలులో డిగ్రీ వరకు పూర్తి చేశారు. సంగీతం మీద ఉన్న మక్కువతో 1992లో కర్నూలు ప్రభుత్వ శారద సంగీత కళాశాలలో డిప్లొమా పూర్తి చేశారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి సంగీత పాటల పోటీల్లో పాల్గొని అనేక అవార్డులు, రివార్డులు పొందారు. శశికళ అనే సంగీత గురువు దగ్గర లలిత సంగీతంలో శిక్షణ పొందారు.



పి.సుశీలమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

**జాఫర్‌బాష పొందిన అవార్డులు:**

- 1995లో ఈటీవీ నిర్వహించని కోల్గేట్ పాడుతా తీయగాలో పాటలు పాడి ఎస్పీ బాలు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.
- 1987లో హైదరాబాద్‌లో అభినందన సంస్కృతిక నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో గెలుపొంది ఎస్పీ చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకున్నారు.
- 2009లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని పి.సుశీలమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



గాయకుడు జాఫర్‌బాష



ఎఎన్‌ఆర్ చేతుల అవార్డు అందుకుంటున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

- 1997లో సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇలా దాదాపు 27అవార్డులను అందుకున్నారు జాఫర్‌బాష

**శ్వాస ఉన్నంతవరకు పాటకే అంకితం : జాఫర్‌బాష, గాయకుడు**

నా శ్వాస ఉన్నంతవరకు పాటకే అంకితం అవుతాను. సంగీతంలో ఎప్పటికీ శిష్యుడిగానే ఉంటూ కొత్త కొత్త పాటలను నేర్చుకుంటా. పాటలకే నా ప్రాణం అంకితం. నా పాటలతో ప్రేక్షకులను మెప్పించడమే తనకు ఆనందం.

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Hush! The child is asleep.**
1. Declarative 2. Affirmative
3. Negative 4. Exclamatory

**2. Choose the correct Exclamatory Sentence.**
1. What a witty answer did she gives!
2. What a nice picture is it!
3. How hot it is today!
4. How beautiful is she!

**3. Could you please hold my bag for a minute?**
1. Command 2. Advice
3. Request 4. Order

**4. Thank you.**
**In the given sentence the subject is :**
1. I 2. You
3. He/she
4. None of the above.

**5. Sit down.**
**The subject of the given sentence is :**
1. I 2. You
3. He/She
4. None of the above.

**6. Always keep your promise.**
1. Statement 2. Imperative
3. Wish 4. Prayer.

**7. Is he an Indian Citizen?**
1. "Wh" Question
2. Negative Imterrogation
3. Yes/No Question
4. Exclamatory sentence

**8. Be quiet or I will punish you.**
1. Imperative 2. Simple
3. Complex 4. Declarative

**9. May you always prosper in life!**
1. Possibility 2. Wish
3. Advice 4. Suggestion

**10. Kindly remember the date and time of our meeting.**
1. order 2. Advice
3. Request 4. Prayer

**11. In which sentence, each of the clauses conveys complete meaning :**
1. Complex 2. Compund
3. Complex – Compound
4. All the above.

**12. I got the book from the library, nevertheless, I had no time to read it.**
1. Simple 2. Complex
3. Compound – complex
4. Compound.

**13. Choose the simple sentence :**
1. Indu likes bananas but Bindu likes apples.
2. Rohit and Kohli starts the Indian innings.
3. I drank some milk and had a grilled Sandwich.
4. We stayed at home since the market was closed.

**14. A complex sentence should have :**
1. Only one finite verb.
2. a subordinate conjunction.
3. A coordinate
4. Two main clauses only.

**15. I ate some fruit. Make it negative interrogative.**
1. Didn't I eat any fruit?
2. Did I eat some fruit?
3. Did I not ate some fruit?
4. Don't I eat some fruit?

**16. I have a boiled egg. Make it negative.**
1. I have no a boiled egg
2. I don't have a boiled egg.
3. I didn't have a boiled egg.
4. I haven't have a boiled egg.

**17. I remember a friend of mine buying several pairs of shoes at a sale.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex – Compound.

**18. Such trips are very enjoyable though they are expensive.**
1. Simple
2. Compound 3. Complex
4. Complex – Compound.




# Sentences

**19. We feel proud of our culture which is very great.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex – Compound.

**20. A police man questioning the man. Choose the auxiliary verb to make an Yes/No Question.**
1. Does 2. Do
3. Is 4. Are

**21. The farmers who live in the village are honest.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex – compound

**22. They were punished because they had come late.**
1. Compound-complex 2. Compound
3. Simple 4. Complex.

**23. Listen to me carefully, or leave the class.**
1. Simple 2. Complex
3. Compound 4. Declarative.

**24. Watching the enranged bull chasing him, he ran with all his might.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**25. The sun rose and the dog disappeared.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**26. All the people were shocked at the sight of this cold –blooded murder.**
1. Complex 2. Simple 3 . Compound
4. Complex-Compound.

**27. After the terrible tempest, the half-sunk sailing boat was unusable.**
1. Complex-Compound
2. Complex 3. Compound
4. Simple

**28. This is the peaceful place where I do morning walk every day.**
1. Simple
2. Compound 3. Complex
4. Complex-Compound

**29. Who will follow the prime minister when he retires?**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**30. I hated the show but it has a large following.**
1. Simple 2. Complex
3. Complex-Compound 4. Compound

**31. Choose the incomplete statement.**
1. Nobody was inside.
2. that I have ever seen.
3. I was surprised.
4. She told me that she was my fan.

**32. Krishna's Mother asked me if I knew where he was.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**33. Despite the risk of being bullied, his parents insisted on his attending mainstream school.**
1. Simple 2. Compound
3. Complex-Compound 4. Complex.

**34. He taught me how to teach. (Interrogative)**
1. Does she teach me how to teach?
2. Did he teach me how to taught?
3. Did he taught me how to teach?
4. Did he teach me how to teach?

**35. His distraught mother couldn't bring herself to hold him until he was four months old.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**36. Choose the compound sentence.**
1. He is too fat to walk.
2. All but Rahul were present.
3. I have not seen for ten months.
4. I wrote to her, but she did not reply.

**37. Cows do not eat the grass. Make it interrogative.**
1. Do cows not eat the grass?
2. Don't cows eat the grass.
3. Do cows eat not the grass?
4. Don't cows not eat the grass.

**38. He does not run fast. (Positive)**
1. He ran fast 2. He runs fast.
3. He does runs fast
4. He did run fast.

**39. I want a medical advice. (Negative)**
1. I do not wanted a medical advice.
2. I did not want a medical advice.
3. I do not want a medical advice.
4. I did not wanted a medical advice.

**40. Did she hate fighting? (General)**
1. She hates fighting.
2. She hated fighting.
3. She hate fighting.
4. She will hated fighting.

**41. How beautiful it is! (Assertive)**
1. It is beautiful
2. It was very beautiful.
3. It is very beautiful
4. It is so beautifully.

**42. You have done a wonderful job! (Exclamatory)**
1. What a job you have done!
2. What a wonderful job have you done!
3. What a wonderful job you done have!
4. What a wonderful job you have done!

**43. Oh no! Karthik has failed in English. (Assertive)**
1. It was sad that Karthik has failed in English.
2. It is very sad that Karthik has failed in English.
3. It is sad that Karthik has failed in English.
4. It was very sad that Karthik has failed in English.

## ANSWERS

1)4, 2)3, 3)3, 4)1, 5)2, 6)2, 7)3, 8)1, 9)2, 10)3, 11)2, 12)4, 13)2, 14)2, 15)1, 16)2, 17)1, 18)3, 19)2, 20)3, 21)2, 22)4, 23)3, 24)1, 25)3, 26)2, 27)4, 28)3, 29)2, 30)4. 31)2 32)2, 33)1, 34)4, 35)2, 36)4, 37)1, 38)2, 39)3, 40)2, 41)3, 42)4, 43)2



**Karthik Nitturu**
English Faculty
Anantapur .

# ప్రసవానికి వస్తే.. ప్రాణాలు తీశారు..!

ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఆమెది మొదటి కాన్పు కాదు.. రెండవది అసలే కాదు.. ముచ్చటగా మూడవ కాన్పు.. చూలాలు అయిన రోజునుండి ఆ వైద్యురాలి దగ్గరనే నెలసరి పరీక్షలు చేయిం చుకొన్నారు. ప్రసవం చేయించుకోనెందుకు ఆ ప్రైవేట్ వైద్యశాలకు వచ్చారు.. వైద్య పరీక్షలు చేసిన వైద్యులు సీజరిన్ చేసి బేబీని అప్ప గించారు. అయితే ప్రసూతి రక్తస్రావం అధికం కావడంతో చాలా వరకు రక్తాన్ని ఎక్కించారు ఫలితం కనిపించక పోవడంతో కర్నూలు కు తీసుకెళ్లాలని సూచించారు.. బాలింతను కర్నూలుకు తీసుకెళ్లా రుఅయితే అక్కడ వైద్యులు ఆ బాలింత మరణించిన నిర్ధారించారు.. దీంతో కుటుంబసభ్యులు ఎమ్మిగనూరు ప్రైవేటు వైద్యశాల వైద్యుల నిర్లక్ష్యానికి బాలింత మరిణించిందని బంధువులతో కలిసి ఆసుపత్రి ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు.. ప్రసవానికి నువ్వు వస్తే ప్రాణాలు తీస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**వివరాల్లోకివెళితే..** ఎమ్మిగనూరు పట్టణంలోనిబళ్లారి– మంత్రాలయం రహదారిలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యంవికటించి మంత్రా లయం మండలం కసుదేవకుంట్ల గ్రామానికి చెందిన సుజాత (28) గర్భం దాల్చినప్పటి నుండి ఎమ్మిగనూరులో ఉన్న ఆ ఆసుప త్రిలో చికిత్స పొందుతూ ఉండగా నిన్నటి రోజు పురిటినొప్పులు రావడంతో, ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి ఆమెకు సీజరిన్ చేసి బేబీ ని అందించారు. తల్లి, బిడ్డక్షేమంగా ఉన్నారని, వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు సంతోషంలో మునిగిపోయారు. కొద్దీ క్షణాల్లోనే సుజాతకు తీవ్ర రక్తస్రావం జరగడంతో వైద్యులు మరోసారి చికిత్స చేస్తుండగా ఒక్కసారిగా ఆమె అపస్మారక స్థితిలో వెళ్ళింది.వెంటనే అక్కడివైద్యులు మెరుగైన చికిత్స కొరకు కర్నూలు కు తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే సుజాత మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో ఎమ్మిగనూరులో ప్రస వం చేసిన ఆసుపత్రి ముందు మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రసవం కోసం వెళితే ఇలా బాలింతను చంపేసి చేతిలో పెడతారా అంటూ వారు ప్రశ్నించారు.ప్రసవం సమయంలో సీజరిన్ చేశాకా రక్తస్రావం వస్తుందటంతో మరోసారి డాక్టర్లు ఆపరేషన్ చేయడంతో నే సుజాత మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా వైద్య అధికారు లు స్పందించి, ఆసుపత్రి పై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని సుజాత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మృతి చెందిన బాలింత సుజాత కు ఇద్దరు బిడ్డలు ఉండగా నిన్నటి రోజు మరో బిడ్డ జన్మనిచ్చింది. దీంతో బాలింత మృతి చెందగా.. పుట్టిన బిడ్డ క్షేమంగా ఉందని బంధువు లు తెలిపారు. గతంలోనే ఈ ఆస్పత్రిలో ఇలాంటి సంఘటనచాలానే చోటు చేసుకున్న దాఖలాలు ఉన్నాయని పట్టణ ప్రజలు గుస గుస లాడుకొంటున్నారు. మృతి చెందిన బాలింత బంధువులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.అక్కడ కిందికి దిగొచ్చిన వైద్యశాల నిర్వాహకులు పెద్దల సమక్షంలో పంచాయతీ చేసి రాజీ కుదుర్చుకున్నట్లు విశ్వస నీయ సమాచారం. దీంతో మృతదేహాన్ని బంధువులు వారి సొంత గ్రామం కలుదేవకుంట్లకు తీసుకెళ్లారు.

# నేరాలు అధికం.. రికవరీ శూన్యం

కర్నూలు జిల్లాలో నేరాలు అధికంగా జరుగుతున్న రికవరీలు శూన్యంగా మారాయి.క్రైమ్‌పార్టీలో పనిచేయలేమంటూ పోలీసులు చేతులెత్తేస్తున్నారు. దీంతో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో జిల్లాలో చోరీలు అధికమవుతున్నాయి. దొంగలను తాము పట్టుకొని వస్తే వారు అమాయకులంటూ ప్రచారం చేస్తున్నారు. దీంతో క్రైమ్ పార్టీ పోలీసులు ఈ శాఖలో పనిచేయలేమంటున్నారు. దీనికి కారణం గత నెల జరిగిన సంఘటనే..

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** గత నెలలో కర్నూలు జిల్లాలో మొత్తం 27ఇళ్లలో చోరీ జరిగాయి. 3వ పట్టణ పోలీసుస్టేషన్‌లో 9 కేసులు, 4వ పట్టణ పోలీసుస్టేషన్‌లో 17కేసులు నమోదయ్యాయి. దీనిపై విచారణ చేపట్టిన ఆయా పోలీసుస్టేషన్‌ సీఐలు, ఎస్‌ఐలు చోరీలకు పాల్పడుతు న్న వారిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. 4వ పట్టణ పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకోగా, 3వ పట్టణ పోలీసులు ఓ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. 3వ పట్టణ పోలీసులు అదుపు లోకి తీసుకున్న వ్యక్తి చోరీలకు పాల్పడుతున్న ముఠాలో ప్రధానమైన వ్యక్తి. దీంతో ఆయా పోలీసుస్టేషన్ల పోలీసులు వారిని విచారణ చేశారు. ఇదిలా ఉండగా 3వ పట్టణ పోలీసులు పట్టుకున్న వ్యక్తి నిర్దోషి , అమా యకుడు అంటూ కొంతమంది వ్యక్తులు కోర్టులో పిటిషన్ వేయడంతో జడ్జి ఆ వ్యక్తిని విడుదల చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో 3వ పట్టణ పోలీసులు ఆ వ్యక్తిని విడుదల చేసే సమయంలో 4వ పట్టణ పోలీసులు అతన్ని అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. దీంతో కొంతమంది కోర్టు విడుదల చేయాలని చెప్పిన వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారంటూ పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో సంఘటన సినిమా ఫక్కీని తలపించింది. దీంతో జిల్లా పోలీసు బాసు క్రైమ్ పార్టీ పోలీసులను పిలిచి ఆ సంఘటనను మరచిపోవాలని ఆదేశించారు. కొన్నిరోజుల తర్వాత మళ్లీ విచారణ చేపట్టాలన్నారు. అలాగే క్రైమ్ పార్టీ పోలీసులు సివిల్‌లో కాకుండా డ్రస్సుల్లో పనిచేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

**క్రైమ్ పార్టీలో పనిచేయలేమంటున్న పోలీసులు :** క్రైమ్ పార్టీలో పని చేయలేమంటూ పోలీసులు చేతులెత్తే స్తున్నారు. సివిల్ డ్రస్సులో కాకుండా పోలీసు డ్రస్సుల్లో విచారణ చేపడితే నిందితులు, దొంగలు పట్టుబడే అవకాశం లేదని వారు చెప్పుకొస్తున్నారు. అదే విధంగా కేసు లు పరిష్కారమయ్యే కాలం చాలా పడుతుం దని వాపోతున్నారు. తాము పట్టుకొస్తున్న నిందితులను, దొంగలను పలువురు నిర్దోషులు అంటూ కోర్టుల్లో పిటిషన్ వేయడం, వారిని వదిలివేయాలని ఉత్తర్వులు వస్తుం డటంతో తాము తమ పనిని సక్రమంగా నిర్వర్తించలేమంటూ వాపోతు న్నారు. మరీ ఈ సమస్య ఎప్పటికీ పరిష్కారమవుతుందో వేచిచూడా ల్సిందే..!

# వాసంతి అస్థికలైన చూపించండి



నందికొట్కూరు,మేజర్‌న్యూస్ : చిన్నారి వాసంతి అస్థికలైన చూపి చండి అని తల్లిదండ్రుల రోదన చూసైనా కూటమి ప్రభుత్వం స్పం దించి చిన్నారి మృతదేహాన్ని కనిపెట్టాలని నంద్యాల జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పగిద్యాల మండలం పరిధిలో ముచ్చుమర్రి గ్రామంలో చిన్నారి బాలిక పై హత్యాచారా సంఘటన జరిగిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి పదిలక్షల చెక్కును అందజేసిన వైసిపి నాయ కులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటన జరిగి 120 రోజులు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం చిన్నారి మృతదేహాన్ని కని పెట్టలేక పోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.చెక్కు ఇచ్చి చేతులు దులుపుకున్నారే కానీ కనీసం ఆ కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించలేక పోయారని విమర్శించారు.ఇద్దరు పిల్లల నేనే చదివిస్తానని నందికొట్కూరు నియోజక వర్గ వైసిపి ఇంచార్జ్ దారా సుధీర్ బాధ్యత తీసుకున్నారు.కూటమి ప్రభుత్వం పేదవారి పై కపట ప్రేమ చూపిస్తుందని అనడానికి నిదర్శనం ఈ సంఘటనే అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలు,చిన్నారుల పైహత్యాచారాలు ఎక్కువ అయ్యాయని అన్నా రు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి నందికొట్కూ రు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ దారాసుధీర్,నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి,మాజీ ఎంపి పోచా బ్రహ్మా నందరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ,ఎమ్మెల్సీలు గంగుల ప్రభాక ర్ రెడ్డి ,ఇషాక్ భాష ,జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి పాల్గొన్నారు.

# ప్లానింగ్ సెక్రటరీల నూతన కార్యవర్గం ఎన్నిక

**కర్నూలు,నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలో ఉన్న సచివాలయంలో పనిచేసే ప్లానింగ్ సెక్రటరీల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలని అంబేద్కర్ భవన్‌లో ఈ ఎన్నిక నిర్వహించారు. ప్లానింగ్ సెక్రటరీల సంఘం అధ్యక్షునిగా కె.పరందాముడు, ఉపాధ్యక్షులుగా నరేష్, జనరల్ సెక్రటరీగా రఘునాథ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా రామక్రిష్ణ, కోశాధికారిగా సంజీవకుమార్, ఉపకోశాధికారిగా జయచంద్రలను ఎన్నుకున్నారు. అలాగే ఈసీ మెంబర్లుగా 5మంది సభ్యులను ఎన్నుకున్నారు.

# పెద్దనేలటూరులో ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలో కార్తీక మాసం ఈశ్వరదేవాలయం ప్రారంభోత్సం సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి టెన్ని స్బల్ ఓపెన్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 20వ తేదీన ఈశ్వరదేవాలయం లింగప్రతిష్ట ధ్వజస్తంభప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు వారు పేరొక్కన్నారు. ఈ టెన్నిస్బల్ ఓపెన్ క్రికెట్పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 9వ తేది లోపు రూ.500 ప్రవేశ రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొం దిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15,000, ద్వితీయ బహుమతిగా రూ.10,016 అందజేస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు రూ.5000 విలువైన టీషర్ట్లు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఇతర వివరాలకు 9390292693,8886137061 లను సంప్రదించాలని కోరారు.

# నేడు మండలంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

సి.బెళగల్ మేజర్ న్యూస్ :



సి.బెళగల్ మండల తహశీల్దార్ కార్యాలయం నందు సోమవా రం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించినట్లు తహశీ ల్దార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొంటారు. ప్రజలనుంచి తాశీల్దార్ అర్జీలను స్వీకరించనున్నారు. కావున మండలంలోని ప్రజలు ఈ కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రేషన్ దుకాణాలపై విజిలెన్స్ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** మండల కేంద్ర మైన గోనెగండ్లలోని రేషన్ దుకాణాలపై శనివారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వ హించినట్లు విజిలెన్స్ఎన్ఫోర్స్మెంట్ అధి కారులు రామకృష్ణ సుని ల్కుమార్ తెలి పారు. ఈ దాడులు శనివారం రాత్రి 12 గంటల వరకు సాగింది. గోనెగండ్ల లో 11 రేషన్ దుకాణాలు ఉండగా అం దులో 8 దుకాణాలను అధికారులు



రేషన్ దుకాణాల్లో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు

రికార్డులను, స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. అందులో 1320004 అనే రేషన్ దుకాణం లో 143 కేజీల బియ్యం తక్కువ వచ్చినట్లు అధికారుల విచారణ లో తెల్చారు. అలాగే 1320036 రేషన్ ణంలో 1115 కేజీల బియ్యం తక్కువ ఉన్నట్లు విచారణలో తెలింది. అయితే ఈ రెండు దుకాణాల పై 6ఏ కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆదివారం సాయంత్రం విలేకరులకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మిగ త ఆరు దుకాణాలను తనిఖీలు చేసి ఇరెగ్యూలర్ కింద వారి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధయ్య, రమన స్థానిక వీర్వోలు పాల్గొన్నారు.

# అహోబిలంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** మండల లోని సమస్యాత్మక గ్రామమైన అహోబిలంలో ఆదివారం ఉదయం ఆళ్లగడ్డ రూరల్ పోలీ సులు కార్డెన్ సెర్చ్ కార్యక్రమ ంలో పాల్గొన్నారు. డీఎస్పీ రవి కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలోని అనుమానాస్పద ఇళ్లలో విస్తృత సోదాలను నిర్వహించారు. రూరల్ సీఐ కంబగిరి రాముడు, రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఇద్దరు సీఐ లు,10 మంది ఎస్సైలు, 60 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన పుట్లాలమ్మ క్షేత్రం



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం సమీపంలో ఉన్న శ్రీరామ తీర్థ ం పుట్లాలమ్మ క్షేత్రంలో కార్తీక మాసం సంద ర్భంగా భక్తులతో పోటెత్తింది. అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి పూజలు నిర్వహించి ఆల య ప్రాంగణంలో కార్తిక దీపాలు వెలిగించారు. త్రేతాయుగంలో పరశురాముడు స్వయంగా ప్రతిష్ఠించిన పరశురామేశ్వర స్వామికి కార్తీక మాసం సందర్భంగా రుద్రాభిషేకాలు, పుష్పాభి షేకాలు జరిగాయి.

# అక్రమ మద్యం విక్రేత అరెస్ట్ -25 మద్యం బాటిళ్లు స్వాధీనం



మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న దృశ్యం

**దొర్నిపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని రామ చంద్రపురం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సుబ్బయ్యను అదుపులోకి తీసు కొని అతని వద్ద నుండి 25మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ. వెంకటేష్ ఆది వారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెం కటేష్ మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు దాడి చేసి సుబ్బయ్య ను అదుపులోకి తీసుకొని 25మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.ఎస్ ఐ వెంకటేష్ కానిస్టేబుల్ రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

# సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

- బలిజ సామాజిక వర్గ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం
- రాష్ట్ర మంత్రి టిజి భరత్



**కర్నూలు, మేజర్ న్యూస్ :** తులసి గ్రూప్స్ అధినేత రామచంద్ర ప్రభు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధ శాఖ మంత్రివర్యులు శ్రీ టిజి భరత్ గారు అన్నారు. స్థానిక కర్నూలు నగరంలో రావూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి పేద బలిజ మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, జనరల్ సెక్రటరీ కోనేటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా తులసి గ్రూప్స్ అధినేత తులసి రామ చంద్ర ప్రభు గారితో కలిసి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ టీజీ భరత్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ టీజీ భరత్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత సేవా దృక్పథంతో మరొకరికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. బలిజ సామాజిక వర్గ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, విఠల్ నగర్ సమీపంలోని రోపా కార్యాలయం నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. తులసీ సీడ్స్ అధినేత శ్రీ తులసీ రామ చంద్ర ప్రభు గారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు విలువలతో కూడిన దేశభక్తి పెంపొందించుకోవాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పేద బలిజ మెరిట్ విద్యార్థులకు 170 మందికి 8 లక్షల రూపాయల ఉపకార వేతనాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ పి. పవన్ కుమార్, బలిజ సంఘ పెద్దలు కోనేటి చంద్రబాబు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు,డాక్టర్ కుల్లాయప్ప, అర్జారామ కృష్ణ, ఆదర్శ అనంతయ్య నాయుడు, దేవి యాడ్స్ విజయ భాస్కర్, డాక్టర్ కొట్టే చెన్నయ్య, శెట్టి విజయకుమార్, బిఎ శ్రీనివాస రావు, ఎనుమల పవన్ కుమార్, పత్తి ఓబులయ్య, మల్లికార్జున మూర్తి, సోమ శేఖర్, అంచ పెద్ద స్వామి, బి. చంద్ర మోహన్, ముద్దం మధుసూదన రావు, రామ ధనుంజయ, కమలనాథ్, మలిశెట్టి దివాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం



మాట్లాడుతున్న కలెక్టర్ జి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి:** నగరంలోని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ఆదివారం తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం, మహానంది, అహోబిలం, యాగంటి, బోగేశ్వరం వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడళ్ళు, రహదారి ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వాహన డ్రైవర్లతోపాటు భక్తులకు జిల్లా ఎస్పీ సూచనలు అందించారు. శ్రీశైలం పాతాళ గంగ ఘాట్ల వద్ద స్నానం చేసే భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేశామన్నారు. నిఘా కోసం సిసి కెమెరాలు, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశామన్నారు. భక్తులు అసౌకర్యాన్ని కలిగించకుండా పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలన్నారు. ఘాట్ రోడ్డులో ఓవర్ టేక్ చేస్తూ ప్రమాదాలకు గురి కాకూడదని సూచించారు. అపరిచిత వ్యక్తులకు విలువైన వస్తువులను అప్పగించవద్దన్నారు. ఇబ్బందులు ఎదురయితే పోలీసు హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.



జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

## వైద్య ఆరోగ్య శాఖలో అనర్హులకు అందలాలు

- వైద్య శాఖలో జిల్లా అధికారులుగా బఫర్ డాక్టర్లు
- వైద్యారోగ్య శాఖలో ఉన్నత పదవులు జూనియర్ల చేతికి
- వింతపోకడలు అవలంబిస్తున్న జిల్లావైద్యాధికారి
- డిఎంహెచ్‌ఓ జపంలో పదవులు పొందిన జూనియర్ డాక్టర్లు
- ఇదేంటని అడిగినసీనియర్లపై డి ఎమ్ హెచ్ ఓ చిందులు?
- గాడి తప్పుతున్న జిల్లా ఆరోగ్య శాఖ పాలన

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ఆ వైద్యాధికారులకు వైద్యరంగంపై ఏమాత్రం అనుభవం కానీ పట్టుకానీ లేదు. అంతకుమించి వైద్య శాఖపై అవగాహన అసలే లేదు. అయితేనేమి జిల్లా వైద్యాధికారి తాను అనుకున్నది వేదమని వైద్య ఆరోగ్యశాఖలో కీలకమైన అధికారాలను జూనియర్ డాక్టర్లకు అప్పగించి ఆశ్చర్యపరిస్తున్నారు. వైద్య శాఖలో జిల్లా వైద్యాధికారి నియంత పాలనను కొనసాగిస్తున్నారని జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చలు వినిపిస్తున్నాయి.ఇందుకు కారణం వైద్యఆరోగ్య శాఖలో అతీ ముఖ్యమైన జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారితో తో పాటు జిల్లా పరిపాలన విభాగం అధికారాలను కనీసం అనుభవం లేని జూనియర్ డాక్టర్లకు అప్పగించడమే. కేవలం ఒక నెల వ్యవధిలో ఇద్దరికీ జిల్లా ప్రోగ్రామింగ్ మానిటరింగ్ అధికారులను బఫర్ డాక్టర్లు గా పనిచేస్తున్న డాక్టర్ శ్రీజ నుండి ఇప్పుడు డాక్టర్.అష్రాఫ్ అలీ కి కట్టబెట్టడంతో పాటు జిల్లా పరిపాలన అధికారాన్ని జూనియర్ డాక్టర్ అయిన డాక్టర్ భరత్ కి ఇవ్వడం సంచలనంగా మారింది.జిల్లా ప్రోగ్రామింగ్ మానిటరింగ్ అధికారిని ఒకరి తర్వాత ఒకరికి జూనియర్ డాక్టర్లకు కేటాయిస్తూ జిల్లా వైద్యాధికారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తీవ్ర చర్చ నడుస్తుంది. వైద్య శాఖలో ప్రొబేషన్ డిక్లేర్ కానీ డాక్టర్లకు ఉన్నతాధికారాలు ఇవ్వడంతో సదరు జిల్లా వైద్యాధికారి విమర్శలను మూటకట్టుకున్నారు. బఫర్ డాక్టర్లమైన తమకు జిల్లా అధికారాలను కట్టబెట్టడంతో పదవులు పొందిన జూనియర్ డాక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటనలు మరచి జిల్లా వైద్యాధికారి జపం చేస్తూనట్లు తెలుస్తోంది. తన జిల్లా వైద్య కార్యాలయంలో బఫర్ డాక్టర్లు (అంటే అత్యవసర సేవల కోసం వినియోగించుకోవాల్సిన వారికి) జిల్లా పదవులు ఇవ్వడంతో వైద్య ఆరోగ్య వ్యవస్థ గాడి తప్పుతుందని పలువురు డిఎంహెచ్‌ఓ తీరుపై బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 120 కి పైగా డాక్టర్లు వైద్య రంగంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. వైద్యరంగంలో ఎంతో అనుభవం, అవగాహన, పట్టు ఉన్న వైద్యాధికారులను పక్కనపెట్టి జూనియర్లకు డాక్టర్లకు జిల్లా పదవులు ఇవ్వడం పట్ల సీనియర్ డాక్టర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సదరు విషయంపై జిల్లా వైద్యాధికారీని సీనియర్ డాక్టర్లు అడుగగా వారిపై జిల్లా వైద్యాధికారి అసహనంతో చిందులు తొక్కినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంలో జిల్లా వైద్యాధికారి తీరుపట్ల సీనియర్ డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది కూడా గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా వైద్య సిబ్బందికి అందజేయాల్సిన ప్రోగ్రాం విధివిధానాలతో పాటు వైద్య శాఖలో ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందికి పట్టు ఉండేలా చూసే జిల్లా ప్రోగ్రామింగ్ మానిటరింగ్ అధికారాలు సీనియర్ డాక్టర్లకు అప్పచెప్పి వైద్య ఆరోగ్యశాఖ పాలన గాడి తప్పకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉందని, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్.వెంకట రమణ



రోడ్డుపై వేసిన ఆహార పదార్థాలను తింటున్న కోతులు

## బాబూ ధర్మం.... ఆకలి తీర్చుకునేందుకు యాచిస్తున్న కోతులు

- ప్రయాణికులు చూపిస్తున్న ప్రేమ... యాచకత్వంలో కోతులు
- ఆహార వేటలో సహజ స్థితిని కోల్పోతున్న కోతులు
- నల్లమల ఘాట్‌రోడ్డులో ఆహారం కోసం ఎదురు చూపులు
- అటవీ అధికారులు హెచ్చరించినా పట్టించుకోని ప్రయాణికులు



కారువద్ద ఆహారం కోసం ఎదురు చూస్తున్న కోతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కోతులంటే ఒకప్పుడు ఆహారం కోసం ఆ చెట్టుపైకి ఈ చెట్టుపైకి ఎగురుతూ , దూకుతూ పట్టణ, గ్రామాలతో పాటు అటవీ ప్రాంతంలో, పొలాలు, పండ్లతోటలు ఉండే ప్రాంతంలో ఆహారాన్ని అన్వేషిస్తు అష్టకష్టాలు పడుతూ పండ్లు, కాయలతో తమ కడపు నింపుకోవడంతో పాటు తమ పిల్లలు కడుపులు నింపేవి. మనిషికి కూటికోసం కోటి విద్యలు అన్నట్లు ఆహారం సంపాదనలో కోతుల కష్టాలు అంతా ఇంతా కాదు.పట్టణంలోని బస్టాండ్లు, రద్దీ ప్రదే శాల్లో చేతిలో కవరు కనిపిస్తే చాలు దాన్ని కొట్టేసేందుకు కోతులు విశ్వప్రయత్నం చేస్తు నయన్నో భయాన్నో ఏదో రకంగా లాక్కోని పరుగెత్తేవి. పెద్ద , చిన్నతేడా లేకుండా వారి చేతుల్లో ఉండే ఆహార పదార్థాలను ఎత్తుకొళ్లేందుకు పెద్ద సాహసమే చేసేవి. కాని జంతువులపై మనుషులకు ఉన్న ప్రేమ, కోతులంటే సాక్షాత్తు ఆంజనేయస్వామిగా భావించే భక్తులు , ప్రయాణికులు తినుబండరాలు, ఫలహారాలు, ఇతర ఆహార పదార్థాలను కోతులకు అందిస్తున్నారు. దీంతో కోతులు ఆహార వేటలో చేసే సాహసాలను మరిచి యాచికత్వం చేసే స్థాయికి చేరుకున్నాయి. నల్లమల ఘాటలోని కర్నూలు-గుంటూరు రహదారిపై, ఆత్మకూరు నుంచి నంద్యాలకు వెళ్లే రహదారిపై ఎవరో వస్తారూ ఏమో ఇస్తారు అనుకొని బాబు ధర్మం అంటూ ఆహారం కోసం కోతులు యాచిస్తున్నాయి. ఈ రెండు రహదారులతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ గుంపులు గుంపులుగా పడిగాపులు కాస్తు ఏదైనా వాహనం ఆగిందంటే చాలు ప్రాణం వచ్చినట్లు గంతులు వేస్తు ఏదైనా ఆహారం వేస్తారేమోనని ఎదురు చూసే దుస్థితిలో కోతులు తమ సహజ స్థితిని కోల్పోయి బిక్షాటన చేస్తున్నాయనడంలో సందేహం లేదు. ఇలా ప్రయాణికులు మిగిలిన కొబ్బరి చిప్పలు, తినుబండరాలు, ఇతర ఆహార పదార్థాలు కోతులకు వేయడం సరికాదంటూ ఓ పక్క జంతు ప్రేమికులు, మరోపక్క అటవీ అధికారులు చెబుతున్నా పట్టించుకోకపోవడం గమనార్హం. కోతులకు ఆహారం అందించేటప్పుడు అవి కీచులాడుకుంటూ ఆహారం వేసే వారిపై కూడా దాడిచేసే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా భక్తులు, ప్రయాణికులు రోడ్లపై కనిపించే కోతులకు ఆహారం వేయరాదని, ఆహారం వేసి వాటి సహజస్థితిని మరిచి బిక్షాటన చేసే స్థాయికి కోతులను తేవద్దని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## మంత్రిని కలిసిన కిరాక్ సీత

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** బిగ్‌బాస్ -8 కంటెస్టెంట్ కిరాక్ సీత రాష్ట్ర న్యాయశాఖా మంత్రి యన్ఎండీ ఫరూక్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిగ్‌బాస్ ఆడేటపుడు తనకు మద్దతు తెలిపినందుకు మంత్రి ఫరూక్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నంద్యాల నూనెపల్లె వాసి కిరాక్ సీత మంచి స్థాయికి ఎదగాలని ఫరూక్ అన్నారు.



కిరాక్ సీతను సన్మానిస్తున్న మంత్రి